క్రీడలతో మానసికోల్లాసం

క్రికెట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, నవంబర్ 28 : యువత స్వయం ఉపాధితో ఎదగాలని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ రోడ్డు సమీపంలో పీపీ బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, నిర్వాహకులు ప్రసన్నకుమార్, శ్రీనివాస్, నాయకులు అనిల్ చౌదరి, సతీశ్ గౌడ్, రాఘవేందర్ రావు, మనోజ్, పోగుల రాంబాబు, కృష్ణ, శ్రీశైలం, కుంచాల రాంబాబు, మల్లారెడ్డి, లక్ష్మీపతి, భావన శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతులకు దిక్సూచిగా రైతువేదికలు

రైతువేదికలో సలహాలు ఇస్తున్న అధికారులు(ఫైల్)

కందుకూరు, నవంబర్ , 28 : ఎంతో ముందు చూపుతో మాజీ సీఎం కేసీఆర్ నాడు నిర్మించిన రైతు వేదికలు నేడు రైతులకు దిక్సూచిగా మారాయి. సాగులో సమస్యలు వస్తే రైతులు వ్యవసాయ అధికారులను కలువాలంటే ఒకప్పుడు మండల కేంద్రానికో, జిల్లా కేంద్రానికో పోవాల్సి వచ్చేది. దీంతో సమయాభావం,ఆర్థిక భారం, రైతులపై పడేది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతు వేదికలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. గతంలో గ్రామ పంచాయతీ, రచ్చబండల వద్ద సభలు సమావేశాలు నిర్వహించే వారు.గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతు వేదికల్లో వ్యవసాయ అధికారులు సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. ప్రతి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి ఉంటూ రైతుల అధునాతన వ్యవసాయ విధానాలు, సమస్యలపై అవగాహన కల్పిస్తున్నారు.

మహనీయుడు జ్యోతిరావు ఫూలే

ఫూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, నవంబర్ 28: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలకు అనుగుణంగా యువత పయనించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్‌లో జ్యోతిరావు ఫూలే ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జ్యోతిరావు ఫూలే వర్ధంతి కార్యక్రమానికి ఆయన హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కులను కాపాడేందుకు మహాత్మా జ్యోతిరావు ఫూలే ఎంతో కృషి చేశారన్నారు.

రక్తదానం మహాదానం

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ఆర్కేపురం, నవంబర్ 28 : రక్తదానం మహాదానమని షైన్ వేవ్ చారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు డా.ముస్తఫా అన్నారు. మంగళవారం అరోరా పీజీ కళాశాలలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో విద్యార్థులు రక్తదానం చేసేందుకు ముందుకొచ్చారు. అనంతరం డా.ముస్తాఫా మాట్లాడుతూ రక్తం కొరత ఉండడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం సరైన సమయానికి దొరకకపోవడంతో ప్రాణాలు పోయిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తం ఇవ్వడానికి ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో విజయ తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, నబంబర్ 28: పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని విద్యుత్ శాఖ అధికారులను మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఆదేశించారు. గురువారం పాతబస్తీ ఫంజేషాలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తొలగించటానికి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇప్పటికే పెండింగ్‌లో కొనసాగుతున్న పనుల పురోగతిపై, నూతన పనుల గురించి ఆరా తీశారు. ప్రజలకు విద్యుత్ ఇబ్బందులను తొలగించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా పలు ప్రాంతాల్లో బంచ్ కేబుళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో పలు ప్రదేశాల్లో విద్యుత్ లైన్ల మార్పు పనులను వేగవంతం చేయాలని, అలాగే ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి, ఏడీఈ వినోద్, శోభన్‌బాబు, ఏఈ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గం పరిధిలోని వివిధ డివిజన్ల మజ్లిస్ పార్టీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

మలక్‌పేట నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలకు చెందిన పలువురికి ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బలాల బాధితులకు అందజేశారు. 54 మందికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యపరిక్షణకు సీఎం సహాయనిధి పథకం ఎంతోగాను ఉపయోగపడుతుందని, అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారందరూ సద్వియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం

కందుకూరు, నవంబర్ 28 : పరిసరాను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిధిలోని నేదునూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం సూచించారు. వ్యర్థాల నిర్వహణ, పునర్వియోగం (రీ సైక్లింగ్) చేపట్టి విద్యార్థులు తీసుకువచ్చిన పాత పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ప్లాస్టిక్ కవర్లు మొదలగు వ్యర్థాలను తూకం చేసి వాటిని వెల కట్టి విద్యార్థులకు కావాల్సిన పెన్నులు,నోట్ పుస్తకాలు, కంపాక్స్ బాక్స్, షార్ప్‌నర్లను అందజేశారు. ఎక్కువ మొత్తంలో తీసుకువచ్చిన అర్చన, సుశాంత్‌లకు గోల్డ్ మెడల్‌ను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రతతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్లోరి, శాంత కుమారి, కౌసలియ, శ్రీవాణి, అబ్దుల్ల, బషీర్, సర్వర్, హుసునొద్దీన్, శ్రీశైలం పాల్గొన్నారు.

కస్తూర్బా టీచర్లకు కనీస వేతనం చెల్లించాలి

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కందుకూరు, నవంబర్ 28 : ప్రభుత్వ కస్తూర్బా బాలికల పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనాలను చెల్లించాలని రంగారెడ్డి జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు కల్పన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కస్తూర్బా ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. మండల టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బుగ్గరాములతో కలిసి ఆమె మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా కస్తూర్బా, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వం తక్కువ వేతనంతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కస్తూర్బా ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ భార్గవి పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్ గౌడ్

హయత్‌నగర్, నవంబర్ 28 : ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అవగాహన కల్పించాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ అన్నారు. గురువారం తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గురించి అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైందని, రియల్ ఎస్టేట్‌పై ఆధార పడ్డ వారి జీవనోపాధి కోల్పోయిందన్నారు. హైడ్రా చర్యతో అటు ప్రజలు, ఇటు రియల్ వ్యాపారులు అయోమయంలో పడ్డారని తెలిపారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు ప్రత్నామ్నాయం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు బత్తుల అంజయ్య, ఉపాధ్యక్షుడు చెన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వట్టిపల్లి జానయ్య, జనరల్ సెక్రటరీ మేక యోగిశ్వర్‌రెడ్డి, ట్రెజరర్ బత్తుల శోభన్, సహాయ కార్యదర్శి మాదగోని సతీశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఫిల్ ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 28: ఓయూ పరిధిలోని ఎంఫిల్ ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ కోర్సు పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సంవత్సరం (పార్ట్-2) రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 11వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

డిసెంబర్ 3న చిత్రకళ ప్రదర్శన

రవీంద్రభారతి, నవంబర్ 28 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, పికాసో దిస్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్తంగా చిత్రకళ ప్రదర్శనను డిసెంబర్ 3న ఉదయం 11 గంటలకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తెలుగు యూనివర్సిటీ పూర్వ విద్యార్థి ఉమేశ్వరి దీప బహదూర్, మారిషస్ తెలిపారు. తెలుగు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు చిత్రకళా ప్రదర్శన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ప్రముఖ చిత్ర కారులు మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలను కాపాడాలి

మాట్లాడుతున్న ఏసీపీ రఘు, సీఐ చంద్రకుమార్

కాచిగూడ, నవంబర్ 28: శాంతి భద్రతలు కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కాచిగూడ ఏసీపీ వి.రఘు అన్నారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ, బస్తీ కమిటీ ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ.. ప్రజలు, వ్యాపారస్తులు, బస్తీ కమిటీల సహకారంతో కాచిగూడ డివిజన్ పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయాలు, కాలనీ, అపార్ట్‌మెంట్, బస్తీలు, పలు వ్యాపార సముదాయాలు, థియేటర్లు, పెట్రోలు బంక్‌లు, విద్యాసంస్థలు, లాడ్జిలు, హోటళ్లు తదితర ప్రాంతాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గుర్తుతెలియని వ్యక్తులు కనబడినా వెంటనే పోలీసులకు సమాచారం అం దించాలని తెలిపారు. ప్రజలకు సమస్యలు తలెత్తితే 871266 0506, 8712660 540 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై డి.సుభాష్, శరత్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జన సభను విజయవంతం చేయాలి

అంబర్‌పేట, నవంబర్ 28 : డిసెంబర్ ఒకటిన జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ మాల మహానాడు నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్ బస్తీలో బస్తీ అధ్యక్షుడు కె.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గడప గడపకూ వెళ్లి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, అంబర్‌పేట నియోజకవర్గ సింహగర్జన ఇన్‌చార్జి క్రాంతికుమార్, సన్నీ, బస్తీ పెద్దలు రాజగోపాల్, బలరాం, అర్జున్, రవి, సత్యనారాయణ, ప్రదీప్, బాలకృష్ణ పాల్గొన్నారు.

మలక్‌పేటను ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యం



ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

మలక్‌పేట, నవంబర్ 28: మలక్‌పేట నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నానని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల తెలిపారు.ఆజంపురా డివిజన్‌లోని వివిధ కాలనీల్లో రూ.3.54 కోట్లతో పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులకు, రూ. 1.83 కోట్లతో నిర్మించిన క్లాక్ టవర్, వర్టికల్ గార్డెన్, రబ్ బ్రిడ్జి, వీడీసీసీ సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజంపురా డివిజన్‌లో గడిచిన నాలుగేండ్లలో రూ. కోట్లు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వసతి, పార్కులు, ప్లే గ్రౌండ్ల అభివృద్ధి, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టిపూర్తి చేశామన్నారు. క్లాక్ టవర్, వర్టికల్ గార్డెన్ ఆజంపురా చమన్ కొత్త శోభను సంతరించుకుందని అన్నారు. కాలనీలు, బస్తీలు అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇవే కాకుండా ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి అత్యధిక చెక్కులు మలక్‌పేట నియోజకవర్గంలోనే పంపిణీ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం నాయకుడు ఎస్ఎం అబ్రార్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ భవనానికి భూమిపూజ

భూమిపూజలో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్ ప్రభతినిధులు

బోడుప్పల్, నవంబర్28: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ భవనానికి గురువారం భూమిపూజ చేశారు. గురువారం చెన్నారెడ్డి ఎన్‌క్లేవ్ ఫేస్-1లో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు జె.లక్ష్మారెడ్డి కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి మద్దికుంట లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్, రాంరెడ్డి, నర్సింహారెడ్డి, బిక్షపతి, మనోహర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రాజారామ్, హరినాథ్, నర్సింహ, రాజరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



బాధితులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేస్తున్న మంద సంజీవరెడ్డి

బోడుప్పల్, నవంబర్28: బోడుప్పల్ నగరపరిధిలోని 26వ డివిజన్‌కు చెందిన డి.సోనియా ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఈ మేరకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన మంజూరైన రూ.21500/చెక్కును గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి సోనియా కుటుంబసభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చొరవతో లబ్ధిదారులకు చెక్కులు సకాలంలో అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో 26వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాసాల మహేష్‌యాదవ్, నాయకులు ఎండీ అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలని వినతి

ఉప్పల్, నవంబర్ 28: జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని చిలుకానగర్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్‌కు కేటాయించాల్సిన అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేయాలని వినతిపత్రం అందజేశారు. సర్వే ఆఫ్ ఇండియా రోడ్డు వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ట్రంక్‌లైన్ ఏర్పాటు, మల్టీలెవల్‌ఫుట్‌పాత్ నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు బన్నాల ప్రవీణ్ పాల్గొన్నారు.

గ్రేటర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల

టెన్నిస్‌లో క్రితికారెడ్డికి బంగారు పతకం

క్రితికారెడ్డి

బోడుప్పల్,నవంబర్28: రాష్ట్రస్థాయి టెన్నిస్ క్రీడలో క్రితికారెడ్డి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. అండర్17 విభాగంలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ప్రథమస్థానంతో బంగారు పతకాన్ని కైవసం చేసుకొన్నారు. డిసెంబర్ 3న అజ్మీర్‌లో జరిగే జాతీయస్థాయి క్రీడలకు తెలంగాణ నుంచి క్రితికారెడ్డి ఎన్నికైంది.

మౌలిక వసతుల కల్పనకు కృషి

పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, నవంబర్ 28: బీఈఎల్ కంపెనీ సహకారంతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ రాజీవ్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పనులకు బీఈఎల్ కంపెనీ ద్వారా మంజూరైన రూ.21 లక్షల నిధులతో పాఠశాల ప్రహరీ ,నీటి పంపు, రంగులు, బాత్‌రూమ్‌లు, ప్రధాన గేటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి, కంపెనీ జనరల్ మేనేజర్స్ కె. శ్రీనివాస్, సీహెచ్. విశ్వనాథన్, కందుకూరి రవిలతో కలిసి పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేందర్‌రెడ్డి, బెల్ కంపెనీ ఫైనాన్స్ హెడ్ బి. శ్రీనివాస్‌రావు, నాయకులు బి. వెంకటాచారి, జంపాల్‌రెడ్డి, నవీన్‌గౌడ్, జయ్‌పాల్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

'కుదురు' గ్రంథావిష్కరణ

కవి, రచయిత్రి నాంపల్లి సుజాత రచించిన కుదురు వ్యాస సంపుటిని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ, బహుళ త్రైమాసిక పత్రిక ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలోని మినీహాల్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమానికి డాక్టర్ తిరునగరి దేవకీదేవి అధ్యక్షత వహించగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి, పూర్వ బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు విచ్చేసి కుదురు వ్యాస సంపుటిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కవి యాకుబ్, నాళేశ్వరం శంకరం, కొండపీటి సత్యవతి, విమలక్కమానస ఎండ్లూరి, గీతాంజలి, ఉషారాణి, మారోజు దేవేంద్ర, సాహితీవేత్తలు, రచయితులు పాల్గొన్నారు.

–రవీంద్రభారతి, నవంబర్ 28 :

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, నవంబర్ 28 : శివం హిల్స్, సరూర్‌నగర్, కమలానగర్, హుడా కాంప్లెక్స్, పుష్పగార్డెన్స్, డెంటల్ కళాశాల, శారదానగర్, నేతాజీనగర్, నరసింహపురి కాలనీ, హయత్‌నగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. శివాలయం పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు బాలాజీనగర్, సీ.ఎస్.ఆర్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, లక్ష్మీభవానీ కాలనీ, లెక్చరర్ కాలనీ, ఫణిగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ, శివంహిల్స్ కాలనీ, సిరి హిల్స్, దుర్గానగర్, విజయనగర్ కాలనీ, వినాయకనగర్, ఎల్లారెడ్డి కాలనీ పరిసర ప్రాంతాలు, సరూర్‌నగర్ పరిధిలో చెరుకుతోట కాలనీ, హుడా కాలనీ, కమలానగర్, కామేశ్వర్‌రావు కాలనీ, క్రాంతినగర్, నేతాజీనగర్, న్యూ హుడా కాలనీ, న్యూ శ్రీనివాస కాలనీ, ఓల్డ్ సరూర్‌నగర్, పోచమ్మబాగ్, సరస్వతీనగర్, వెంకటేశ్వర కాలనీ పరిసర ప్రాంతాలు, కమలానగర్ పరిధిలో బాలాజీ కాలనీ, బాపూనగర్, చెరుకుతోట కాలనీ, హుడా కాలనీ, కమలానగర్, కామేశ్వర్‌రావు కాలనీ, క్రిష్ణానగర్, నేతాజీనగర్, న్యూ కమలానగర్, న్యూ వివేకానందనగర్, పోచమ్మబాగ్, శారదనగర్, సరస్వతీనగర్, సిరినగర్ కాలనీ, సిడింకేట్ బ్యాంక్ కాలనీ, తిరుమలనగర్ పరిసర ప్రాంతాలు, హుడా కాంప్లెక్స్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆంధ్రకేసరినగర్, బాలాజీ కాలనీ, బాపూనగర్, హుడా కాలనీ, హుడా కాంప్లెక్స్, కామేశ్వర్‌రావు కాలనీ, పోచమ్మబాగ్, శారదానగర్, సిండికేట్‌బ్యాంక్ కాలనీ, త్యాగరాయనగర్ పరిసర ప్రాంతాలు, పుష్పగార్డెన్ పరిధిలో అన్నపూర్ణ కాంప్లెక్స్, కమలానగర్, న్యూ హుడా కాలనీ, ఓల్డ్ సరూర్‌నగర్ పరిసర ప్రాంతాలు, డెంటల్ కళాశాల పరిధిలో కమలానగర్, నేతాజీనగర్, న్యూ కమలానగర్, సిండికేట్‌బ్యాంక్ కాలనీ పరిసర ప్రాంతాలు. నరసింహపురి కాలనీ పరిధిలో డాక్టర్స్ కాలనీ, నరసింహపురి కాలనీ, హుడా కాలనీ పరిసర ప్రాంతాలు, హయత్‌నగర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం వరకు ఆనంద్‌నగర్, గ్రీన్‌హుండ్ కాలనీ, హయత్‌నగర్, దసరా దేవాలయం, హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల, హయత్‌నగర్ ఓల్డ్ విలేజ్, కమ్మరి బస్తీ, పద్మాలయ, పద్మావతి కాలనీ, ఆర్కేపురం, ఆర్టీసీ కాలనీ, శాంతివనం టౌన్‌షిప్, శ్రీ సూర్యనగర్, శ్రీనివాస కాలనీ, వినాయకనగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

ఆస్మాన్‌ఘడ్ పరిధిలో..

సైదాబాద్: ఆస్మాన్‌ఘడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ సరస్వతినగర్ కాలనీ, 11కేవీ పీఆండ్‌టీ కాలనీ ఫీడర్ల పరిధిలో ఉదయం 10. 30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు,11కేవీ ఆనంద్ బిస్కెట్ ఫ్యాక్టరీ,11కేవీ ఆర్టీఏ ఆఫీస్, 11కేవీ శ్రీనగర్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బీఫార్మసీ పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 28: ఓయూ పరిధిలోని బీఫార్మసీ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్